హైదరాబాద్
12-8-2023
సంపుటి:08
సంచిక: 341
పేజీలు: 4
వెల: రూ.5/-

సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

# మూక దాడికి మరణమే

## ఇక.. భారత న్యాయ సంహిత.. సీఆర్పీసీ స్థానంలో 'నాగరిక్ సురక్ష'

- అన్ని సెక్షన్ల మార్పు, కుదింపు
- ఐపీసీ 302 పోయి.. బీఎన్ఎస్ 99
- దేశద్రోహ చట్టం రద్దు.. కొత్త చట్టం మరింత కఠినం
- మూక హత్యలకు నిర్వచనం.. ఉరి శిక్ష
- మైనర్లపై అత్యాచారాలకూ మరణ దండన
- గ్యాంగ్ రేప్ చేస్తే 20 ఏళ్లు జైలు
- పోలీసు తనిఖీలను వీడియో తీయాల్సిందే
- ప్రతి 90 రోజులకు ఎఫ్ఐఆర్ అప్‌డేట్
- ఎక్కడి నుంచైనా ఈ-ఎఫ్ఐఆర్ నమోదు
- ఓటర్లను ప్రలోభపెడితే ఏడాది జైలు
- నేర న్యాయవ్యవస్థ సంపూర్ణ ప్రక్షాళన



(న్యూఢిల్లీ : కంద్ర ప్రభుత్వం అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే ఇకపై ఈ మాటలు వినిపించవు. మున్ముందు... 'బీఎన్ఎస్ సెక్షన్ 99వ ప్రకారం యావజ్జీవ శిక్ష విధిస్తారు. ఔను... ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), నేర శిక్షా స్మృతి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్), ఎవిడెన్స్ యాక్ట్‌లను సమూల ప్రక్షాళన చేయాలని కేంద్రం నిర్ణయించుకుంది. కేవలం వాటి పేర్లను 'భారతీయీకరణ' చేయడం కాదు! సెక్షన్లూ పూర్తిగా మారిపోనున్నాయి. దీనిపై కేంద్రం శుక్రవారం పార్లమెంటులో బిల్లులు ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్-ఐపీసీ (1860) స్థానంలో 'భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) అమలులోకి వస్తుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్-సీఆర్పీసీ(1898)ను పక్కనపెట్టి భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎసఎస్) అమలు చేయనున్నారు. ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు(1872) స్థానంలో భారతీయ సాక్ష్య(బీఎస)ను ప్రవేశపెడతారు. ఈ కొత్త బిల్లులను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీని ప్రకారం... ఇప్పటిదాకా హత్యా నేరాన్ని సెక్షన్ 302 ఐపీసీ కింద నమోదు

మిగతా 3 లో

## ముగిసిన పార్లమెంటు

3లో



## అంతు చూస్తారట!

- యాత్రలు, సభలు పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారు
- అంగళ్లలో చంద్రబాబే రెచ్చగొట్టి గొడవలు సృష్టించారు
- అనుమతి లేకుండా పుంగనూరులోకి వెళ్లాలని ప్రయత్నించారు
- క్యాడర్‌ను రెచ్చగొట్టి 47 మంది పోలీసులపై దాడి చేయించారు
- ఒక పోలీసు సోదరుడి కంటి చూపే పోగొట్టారు
- మీరు సంక్షేమం, అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- పేదలకు ఇంగ్లిష్ మీడియం వద్దన్న చరిత్ర ఎవరిది?

3లో



## జగన్‌కు ఒక్క ఇల్లు చాలదా?

- రుషికొండపై అన్నీ ఉల్లంఘనలే
- కొండను బోడిగా చేసేశారు
- ఉత్తరాంధ్ర ప్రజలు నిలదీయాలి
- పవన్ కల్యాణ్ పిలుపు

విశాఖపట్నం/ఎండాడ, ఒక ముఖ్యమంత్రికి ఎన్ని ఇళ్లు కావాలి.. ఓ మూల కూర్చోవడానికి ఒక ఇల్లు సరిపోదా అని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఈ రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలో ఆలోచించడానికి రుషికొండపై సీ వ్యూ కలిగిన కార్యాలయం కావలసి వచ్చిందా అని సీఎం జగన్‌ను నిలదీశారు. చక్కటి ప్రభుత్వ అతిథి గృహాన్ని తాకట్టు పెట్టేసి, ఆ డబ్బులతో ఇక్కడ బంగళాలు కడుతున్నారని ధ్వజమెత్తారు. కిర్లంపూడి లేఅవుట్ మొత్తం తనఖా పెట్టేశారని, వారి ధనదాహానికి అంతు లేకుండా పోతోందని.. దీనిని ఉత్తరాంధ్ర ప్రజలంతా నిలదీయాలని పిలుపిచ్చారు. ఎవరూ ప్రశ్నించకపోతే అరాచకాలు ఇంకా పెరిగిపోతాయన్నారు. ప్రజల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లాలనే తాను రుషికొండ

3లో

## గ్రూప్-2 వాయిదా వేస్తారా.. లేదా!?

- 14న వివరాలు అందజేయండి
- టీఎస్‌పీఎస్సీకి హైకోర్టు ఆదేశాలు
- పదేళ్లుగా లేనిది.. హడావిడిగా ఏంటి?
- అభ్యర్థుల ఇబ్బంది పట్టించుకోకుండా
- మొండిగా టీఎస్‌పీఎస్సీ: పిటిషనర్లు
- ఇతర పరీక్షలతో సంబంధం లేదు..



హైదరాబాద్, గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేస్తారా? లేదా? అనే అంశంపై ఈనెల 14న వివరణ తెలియజేయాలని టీఎసపీఎస్సీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బయట జరుగుతున్న ఆందోళనలను తాము గమనిస్తున్నామని, అభ్యర్థులందరూ కోర్టుకు రాలేరని, ఒక్క అభ్యర్థి వచ్చినా న్యాయం చేయాల్సిందేనని, లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన వ్యవహారమైనందున ఎక్కువ సమయం ఇవ్వలేమని, ఈనెల 14న నిర్ణయం తెలియజేయాలని స్పష్టం చేసింది. ఈ నెల 16 వరకు సమయం ఇవ్వాలన్న టీఎసపీఎస్సీ అభ్యర్థనను తోసిపుచ్చింది. గురుకుల, జేఎల్ పరీక్షలున్న నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని పేర్కొంటూ 150 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ పి.మాధవీదేవి ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గిరిధర్‌రావు, న్యాయవాది బి.నర్సింగ్ వాదనలు వినిపించారు. గ్రూప్-2 పరీక్షలకు ఐదు లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, ఒక్క ఆగస్టు నెలలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే 21 పరీక్షలు జరుగుతున్నాయని, వాటిలో

3లో



3లో

## మణిపూర్ మంటలు చల్లారడం మోదీకి ఇష్టం లేదు

- ఓవైపు రాష్ట్రం మండిపోతుంటే..
- ప్రధాని లోక్‌సభలో జోకులు వేస్తున్నారు
- 'భరతమాత' పదాన్ని రికార్డుల నుంచి
- తొలగించడం అవమానకరం: రాహుల్

## 'న్యూస్‌క్లిక్'కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- వెబ్‌సైట్ వ్యవస్థాపకుడు ప్రబీర్
- వెబ్‌సైట్ వ్యవస్థాపకుడు ప్రబీర్‌కు కూడా
- వారాల్లోగా కౌంటర్ దాఖలుకు ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: న్యూస్‌క్లిక్ పోర్టల్, దాని వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థకు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో వీరిపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దం టూ గతంలో జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన పిటిషన్‌కు మెరిట్ ఉందని, దాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరంఉందని న్యాయమూర్తి జస్టిస్ సౌరభ్ బెనర్జీ వ్యాఖ్యానించారు. ఈ నోటీసులపై రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని న్యూస్‌క్లిక్ పోర్టల్‌ను, పుర్కాయస్థను బెంచ్ ఆదేశించింది. ఈ కేసు విచారణ

3లో

## ఒకవైపే చూడు!

- వైసీపీ అరాచకాలకు సెల్యూట్
- బాధిత టీడీపీ శ్రేణులపైనే లాఠీ
- వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడిచేస్తే
- వారిని వదిలి ప్రతిపక్షంపై కేసులు
- ఎస్పీ నుంచి ఎస్ఐ వరకూ ఇదే తీరు
- బాబు ఇల్లు, టీడీపీ ఆఫీసుపై దాడి,

(అమరావతి: పల్నాడులో ప్రతిపక్ష పార్టీల ఇళ్లు లూటీ చేసినా.. గన్నవరంలో వాహనాలు తగుల బెట్టినా.. దక్షిణాదిలో జడ్ ప్లస్ భద్రత ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు ఇంటిపైకి వైసీపీ ఎమ్మెల్యే దాడికి

# సాంపాదకీయం

## తీర్పులు కాదు, గద్దర్ ప్రయాణాన్ని చర్చించాలి!

గద్దర్ మరణించినప్పటినుంచీ తెలుగు, తెలుగేతర ప్రజాసమూహం శోకసముద్రంలో మునిగితేలుతోంది. మాధ్యమాల పుణ్యాన గద్దర్ గళం ఇంటింటా వినబడుతోంది. సోషల్‌మీడియాలో గద్దర్ యేభయ్యేళ్ల ప్రస్థానం మీద, గద్దర్ ప్రభావం మీద చర్చ సాగుతోంది. గద్దర్‌ని బోనులో నిలబెట్టి కొందరు తీర్పులు చెప్తున్నారు. కొందరు గద్దర్‌ని విమర్శకు అతీతుడిగా వాదిస్తున్నారు. నిజానికీ తీర్పులు, వాదనలూ గద్దర్ బతికున్నపుడూ జరిగేయి గానీ ఇంత స్థాయిలో కాదు. ఈ తీర్పులూ, వాదనలు తన దృష్టికి వచ్చినపుడల్లా గద్దర్ సమాధానాలు చెప్పాడు. ఆ సమాధానాల మీద చర్చ జరిగుంటే బాగుండేది, చర్చగాక తీర్పులు చెప్పారు. ఆ తీర్పుల్ని గొంగడి దులిపినట్టు దులిపేసి, చేతికర్ర సర్దుకొని తన దారిన తాను నడిచేడు గద్దర్. ఈ తీర్పులు, వాదనలను (ముఖ్యమైనవి) రెండుగా విభజించవచ్చు. వామపక్ష (బులెట్ బాట) వాదులు, ఆ బాట అభిమానులూ తీర్పులిచ్చేవాళ్లుగా, బేలెట్ బాట, దళిత, బహుజనబాట వాదులు, వారి అభిమానులూగా విభజన చేయొచ్చు. గద్దర్ తమ ఉద్యమాలతో నడచిన కాలపు విప్లవకళాకారుడిగా పేర్కొంటూ, ఆ కాలపు గద్దర్ కృషికి, గద్దర్ ప్రభావానికీ జేజేలు చెప్తూ నివాళులర్పించాయి పార్టీలు. గద్దర్ మలిదశ ప్రయాణాన్ని తిరస్కరిస్తూ, తొలిదశ గద్దర్‌కు నివాళులర్పించాయి విప్లవ సాహితీసంస్థలు. సందట్లో సడేమియాగా ప్రసిద్ధులు మరణించినపుడల్లా సోషల్ మీడియాలో వీరంగమేసే గణాచారులూ, గణాచారిణులూ, పడకకుర్చీ విప్లవమేధావులు, విప్లవపార్టీల కవచాలు తొడుక్కొని వీధుల్లోకి వచ్చే వికర్ణులూ... జజ్జనకరి, జనారే అందుకున్నారు. గద్దర్ దాదాపు నాలుగు దశాబ్దాలు బులెట్ బాటను సమర్ధిస్తూ, అందులో నడుస్తూ, గొప్ప కళాకారుడిగా రూపొందేడనీ, పోరాడే ప్రజలకు ఉత్తేజం కలిగించేడనీ, ఆ బాట వదిలేక ఆనాటి ఉత్తేజం ఆతనిలో నేడిపుడు లేదనీ, చివరికి మరణించాక అంత్యక్రియలు కూడా ఉత్తేజకరంగా జరగలేదనీ, తన దేదీప్యమానమైన కళాప్రభాకరుడ్ని తానే మబ్బుల్లోకి మరలించి మాయమయినాడనీ, ఇపుడు కాదు ఇంతకుమునుపే విప్లవకళాకారుడిగా మరణించాడు, ఇపుడు భౌతికంగా మరణించాడని, అతని జీవితానికి కొనసాగింపే మరణమనీ తీర్పులిస్తున్నారు. సరే, బేలెట్ బాటలోని దళిత, బహుజనవాదులు తమకొక యోధుడు లభించాడనీ, ఇన్నేళ్లు తమకు దూరం చేసినవారిని తప్పుబడుతూ, గద్దర్‌ని ఒప్పులకుప్ప అంటున్నారు. ఈ సందర్భంలోనయినా చేయాల్సిన చర్చ, తీసుకోవాల్సిన గుణపాఠం తీసుకోవటం లేదన్పిస్తోంది (ముఖ్యంగా బులెట్‌బాట వాదులు). సాయుధబాట జయాపజయాల సంగతి కంటే, ఆ బాట సరయినదా, కాదా అన్న చర్చకంటే నేను చర్చించదలచుకున్నది.. సాయుధబాటకు 'సైదోడుగా విశాల ప్రజాసమూహ నిర్మాణమొకటి ఉండాలి. ఆ నిర్మాణంవేపు విశాల ప్రజాసమూహాల్ని నడిపించే నమ్మికను కలిగించే నాయకులు కావాలి. ముఖ్యంగా సాహిత్య, కళారంగాల్లో ఈ దిశలో నిర్మాణం ఉండాలి.



## కాశీపతి గారి ఆశయాలను కొనసాగిస్తాం..

**ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ,**

**పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి ఏ. సాంబ .**

**హైదరాబాద్ ఆగస్టు 11/సమ సమాజం:** స్థానిక విద్యానగర్ సిపి భవన్ లో ప్రముఖ విప్లవ కవి జర్నలిస్ట్ కామ్రేడ్ యాదాటి కాశీపతి గారి 7వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ, పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి ఏ.సాంబ కాశీపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశీపతి విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యులుగా చాలా కాలం పని చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, భారతదేశంలో నెలకొన్న సమస్యలపై ఉత్తమ కమ్యూనిస్టు కామ్రేడ్ చద్రపుల్లారెడ్డి బావలకు ఆయన రూపొందించిన ప్రతిఘటన పోరాటాలకు కాశీపతి వారధిగా పని చేశార ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతాలలో తిరిగి పీడిత తాడిత ప్రజల పక్షాన తన గలాన్ని విప్పారు ప్రజలను చైతన్యం పరుస్తూ విప్లవ బాటలో నడిపించార నూతన ప్రజాస్వామ్య విప్లవ మార్గంలో విప్లవంచినప్పుడు మాత్రమే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వస్తుందని చెప్పాడు కాశీపతి కవిగా రచయితగా ఉపన్యాసకుడిగా జర్నలిస్టుగా ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నప్పుడు ప్రజల పక్షాన నిలిచాడు తన జీవితం చివరి వరకు విప్లవదేవం కోసం పరితపించారు ఆయనకు వచ్చిన కలెక్టర్ ఉద్యోగాన్ని కూడా తిరస్కరించాడు ఆదర్శ కమ్యూనిస్టుగా నిలిచాడు ఆశయ సాధన కోసం నూతన ప్రజాస్వామ్య విప్లవంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, పి.డి.ఎస్.యు సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్ నాయకురాలు ధరణి, ప్రజాపంథా మేనేజర్ మల్లిక్, ఐ.ఎఫ్.టి.యు నాయకులు కొండలు,తిరుపతి పాల్గొన్నారు.



## మునుగోడు నియోజకవర్గ పల్లెల్లో ఖరీదైన కార్ల జోరు ప్రజాచైతన్య యాత్ర పేరుతో ప్రజల ముందు పగటి వేషం








### జనాధరణ లేకున్నా వాలెంటీర్లతో చల్లమల్ల హడావిడి

- ఆరు రోజుల చల్లమల్ల పాదయాత్ర
- నాంపల్లి నుంచి చండూరు వరకు
- టీపీసిసి ఆదేశాలు అంటూ బాకాలు
- అనుకున్న ప్రకారం జరగని పాదయాత్ర
- రెండు వర్గాలుగా చీలిన మునుగోడు కాంగ్రెస్ ఆగం ఆగం

హైదరాబాద్, ఆగస్టు 11 (సమసమాజం) :
మునుగోడు కాంగ్రెస్ పార్టీ తరఫున చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర పేరుతో క్యాడర్‌లో భరోసా ఇవ్వాలని ప్రయత్నాలు చేసినా లాభం లేకుండా పోయింది. మునుగోడు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలడంతో మునుగోడు కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో జోష్ తగ్గింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇంఛార్జ్ పాల్వాయి స్రవంతి తన క్యాడర్‌ను పదిలం చేసుకోగా, చల్లమల్ల వేరు కుంపటి ఏర్పాటుతో కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. రెండు వర్గాలుగా ఏర్పడిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో అన్ని గ్రూపులు ఒక్కటై పని చేస్తాయో లేదో చూడాలి.

**చల్లమల్ల ఒంటెద్దు పోకడతో మునుగోడు కాంగ్రెస్‌లో సమన్వయ లోపం !**

గత కొంత కాలంగా మునుగోడు నియోజక వర్గంలో చల్లమల్ల సొంత క్యాడర్‌ను ఏర్పాటు చేసుకోవడం, కమిటీల పేరుతో గ్రూపులుగా విడగొట్టేందుకు అనేక పావులు కదిపిన చల్లమల్ల తన బలం పెంచుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే చల్లమల్ల కృష్ణారెడ్డి ఒంటెద్దు పోకడతో పాల్వాయి స్రావంతితో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన పున్న కైలాష్ నేతలను లెక్క చేయకుండా తన అనుచరవర్గాన్ని ఏర్పాటు చేసుకొని ఎదురు దాడి చేయడంతో చల్లమల్లకు బీసీ సామాజిక వర్గం మద్దతు కరువైంది. ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన క్యాడర్ చల్లమల్లకు దూరం కావడంతో చల్లమల్లకు ఎటూ పాలుపోవడం లేదు. దీనితో ఆరు రోజుల పాదయాత్ర ఆటకెక్కింది.

**ప్రజా చైతన్య యాత్ర అట్టర్ ప్లాప్ !**

ఖరీదైన కార్లతో పల్లెల్లో హడావిడి చేసేందుకు చల్లమల్ల కృష్ణారెడ్డి పాదయాత్ర మొదలుపెట్టడంతో ప్రజలు ఆసక్తి చూపడం లేదు. గ్రామాల్లో ఉదయాన్నే వ్యవసాయ పనుల్లోకి వెళ్లే ప్రజలకు డబ్బులు ఇచ్చి నిలబెట్టుకుని చల్లమల్ల కృష్ణారెడ్డి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడంతో బలవంతంగా తన చల్లమల్ల ఉపన్యాసాలు వింటూ విస్తుపోతున్న జనంను సద్ది చెప్పేందుకు వాలెంటీర్లు ఆపసోపాలు పడుతున్నారు. ఇదిలా ఉంటే టీపీసిసి ఆదేశాల ప్రకారం పాదయాత్ర చేస్తున్నానని చల్లమల్ల తన అనుచరులతో చెప్పుకుంటూ పబ్బంగడుపుకుంటున్నారు. ఓ దిక్కు పూర్తి స్థాయిలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొనకపోవడంతో చల్లమల్లలో ఆందోళన నెలకొన్నదని వినికిడి.

## గంజాయి విక్రేత అరెస్ట్

**జగిత్యాల టౌన్/ పృథ్వి న్యూస్:** జగిత్యాలలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని జగిత్యాల పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారని జగిత్యాల డీఎస్పీ వెంకట స్వామి తెలిపారు. శుక్రవారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో టౌన్ సీఐ నటేష్ గౌడ్ తో కలిసి డిఎస్పీ వెంకట స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలో గంజాయి విక్రాయిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు సోదాలు చేసినట్లు వివరించారు. సోదాల్లో జగిత్యాల పట్టణంలోని జెండా మహెల ప్రాంతానికి చెందిన ఎస్ కే ముఖత్ అనే యువకుడి వద్ద రెండున్నర కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు.అతడి వద్దనుంచి రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ముఖత్ ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ వెంకట స్వామి తెలిపారు. సీఐ నటేష్ గౌడ్, ఎస్సై రహీమ్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి.

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుల వినతి.**

**తొర్రూరు సమ సమాజం:** కొన్ని సంవత్సరాలుగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకు వెళుతూ ప్రజా సమస్యల పక్షాన జీతాలు లేకుండా విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. గత జూన్ లో 40 మంది విలేకరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం హర్షనీయం అలాగే ఇంకొంతమంది వర్కింగ్ జర్నలిస్టులు 25 మంది ఉన్నారు వారికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తే మరింత సంతోషిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతిపత్రం అందజేయగా మరుసటి రోజు అందజేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల విషయంలో విచారణ చేసి సీనియారిటీ ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో దాదాపు రెండు నెలలపాటు మంత్రి మాటపై ఆగిపోయామని అన్నారు. ఈరోజు అనగా శుక్రవారం 11.08.2023 న ఆ 40 మంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దగ్గరికి వెళ్లగా మళ్లీ ఆ 40 మందికి ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి అన్నాడనే విషయం తెలియగానే మళ్లీ మంత్రి ఎర్రబెల్లికి మరోసారి వినతి పత్రం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు 40 మందికి



మాత్రమే ఇండ్ల పట్టాలు అందజేయడం సరికాదని వర్కింగ్ జర్నలిస్టులందరికీ తొర్రూరు డివిజన్ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారికి సీనియారిటీ ప్రకారం అందజేయకుండా ప్రభుత్వ పత్రికలు అంటూ కొందరికి.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిన విలేకరులకు కూడా మరోసారి అందజేసి.. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కథనాలు రాస్తున్న నిజమైన నిరు పేద వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ 40 మందితో పాటు మరో 25 మంది వర్కింగ్ జర్నలిస్టులకు కూడా రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేసి వారిని కూడా ఆదుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, సీహెచ్ రామకృష్ణ, వేర్పుల మహేష్, రెడ్డబోయిన దిలీప్, అంకం సురేష్, వెల్తురు పూర్ణచందర్, వీరాంజనేయులు, సారయ్య, మహేందర్, కుక్కల కృష్ణ, బొచ్చు మురళి, కటకం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

**- వెంకటాపురం గ్రామంలో ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం హేయమైన చర్య.**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెవిటి సధాకర్ యాదవ్.**

**తొర్రూరుసమ సమాజం:** అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలను మానుకోవాలని తొర్రూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెవిటి సుధాకర్ యాదవ్ హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో గత బుధవారం బోనాల పండుగ సందర్భంగా గుడికి పోయే రోడ్డు ప్రక్కన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాడ్ల ఝాన్సీరెడ్డి స్వాగత ఫ్లెక్సీలను తొర్రూరు కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటు చేయగా ఆ ఫ్లెక్సీలను వెంకటాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు గురువారం రాత్రి ధ్వంసం చేయగా వెంకటాపురం గ్రామంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెవిటి సదాకర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో చిల్లర రాజకీయాలు చేస్తూ వెంకటాపురం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా



కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాడ్ల ఝాన్సీరెడ్డి స్వాగతం కొరకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ప్రజల్లో ఆమెకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో కూడా తొర్రూరు మున్సిపాలిటీ మండల పరిధిలోని మాటేడు గ్రామంలో కూడా ఇదేవిధంగా ఫ్లెక్సీలను ధ్వంసం చేశారని అయినా కూడా మేము వారికి సంబంధించిన ఫ్లెక్సీలను ధ్వంసం చేయలేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ కార్యకర్తల్లాగా దిగజారారని.. మా పార్టీ సిద్ధాంతం దానికి విరుద్ధమని తెలిపారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉంటే మంచిదని.. మా మంచితనాన్ని అలుసుగా తీసుకొని ఇలాంటి చర్యలు పునరావృతం చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్ రాయిపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బొలగాని సురేందర్, వీరన్న బాబు, గుండాల వెంకన్న, యాకన్న, మల్లయ్య, ఉప్పలయ్య, వంగ యశోద, లక్ష్మయ్య, వీరన్న, సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్–2 వాయిదా వేస్తారా.. లేదా!?

(మొదటి పేజీ తరువాయి)

గురుకుల ఉపాధ్యాయులు, జేఎల్ పరీక్షలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇతర పరీక్షలు రాసే అభ్యర్థులు గ్రూప్–2కు సైతం హాజరవుతున్నారని, వేర్వేరు సిలబస్ కలిగిన పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులకు తగిన వ్యవధి ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.

గత పదేళ్లుగా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇప్పుడు ఇంత హడావిడిగా పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. అభ్యర్థుల ఇబ్బందులను పట్టించుకోకుండా టీఎస్‌పీఎస్సీ మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పరీక్షలు వాయిదా వేయాలని పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోలేదని, హడావిడిగా పరీక్షలు పెట్టామనిపించుకుంటే అసలు ఉద్దేశం నెరవేరినట్లు కాదని వ్యాఖ్యానించారు. టీఎస్‌పీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. గ్రూప్–2 పరీక్షలను హడావిడిగా పెట్టడం లేదని స్పష్టం చేశారు. "ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చాం. 5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షల కోసం ఎదురు చూస్తున్నారు. వారందరికీ లేని అభ్యంతరం కేవలం 150 మందికి ఉండాల్సిన అవసరం లేదు. 33 జిల్లాల్లోని 1,535 కేంద్రాల్లో పరీక్షలకు ఏర్పాట్లు చేశాం. ఈ పరీక్షకు గురుకుల పరీక్షలకు సంబంధం లేదు. గురుకుల పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య కేవలం 60 వేలు మాత్రమే" అని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. "అభ్యర్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధమై పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసేలా టీఎస్‌పీఎస్సీ అవకాశం ఇవ్వాలి. పరీక్షలు రాస్తున్న అభ్యర్థులందరూ కోర్టుకు రాలేరు. 150 మంది కాదు.. ఒక్కరు వచ్చినా న్యాయం చేయాలి. వాయిదా వేసే అంశంపై ఈనెల 14న నిర్ణయం తెలియజేయాలి. తదుపరి విచారణను ఈనెల 14కు వాయిదా వేసింది. గ్రూప్–2 పరీక్షలను వాయిదా వేయాలన్న డిమాండ్‌తో గన్‌పార్క్ వద్ద శనివారం బీఎస్పీ సత్యాగ్రహ దీక్షను చేపట్టనుంది. దీనికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరుకానున్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మంది గ్రూప్ 2 అభ్యర్థులకు న్యాయం చేసేందుకే శాంతియుతంగా గన్‌పార్క్ వద్ద దీక్షను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గ్రూప్–2 పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ వందలాది అభ్యర్థులు శుక్రవారం బీఎస్పీ కార్యాలయంలో ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల, పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్స్ పరీక్షలు పూర్తయిన తర్వాతే గ్రూప్–2 నిర్వహించాలన్నారు. కాగా, గ్రూప్ 2 వాయిదాకు డిమాండ్ చేస్తూ సత్యాగ్రహ దీక్షకు సిద్ధమైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఆయన ఇల్లు, బీఎస్పీ కార్యాలయం వద్ద భారీగా మోహరించారు. ప్రవీణ్ ఎటూ వెళ్లకుండా చుట్టుముట్టారు. అటుగా ఎవరూ వెళ్లకుండా దిగ్బంధించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా, నిరుద్యోగుల కోసం చేపట్టిన పోరాటంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటానని ప్రవీణ్ స్పష్టం చేశారు. గూప్–2 పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు చేస్తున్న డిమాండ్ పట్ల టీఎస్‌పీఎస్సీ సానుకూలంగా స్పందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విజ్ఞప్తి చేశారు. వరుసగా గురుకుల, జూనియర్ లెక్చరర్ నియామక పరీక్షలు ఉండడం, వాటి మధ్యలో గ్రూప్–2 పరీక్షలు రాయాల్సి ఉండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు.

# 'న్యూస్‌క్లిక్'కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే నెల 6న జరగనుంది. ఈడీ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఇది భారీ నేరపూరిత కుట్ర అని, పెయిడ్ న్యూస్ కోసం న్యూస్‌క్లిక్‌కు కోట్లాది రూపాయలు అందాయని పేర్కొన్నారు. ఈ కేసు విచారణను ఇన్నాళ్లుగా వాయిదా వేస్తూ వచ్చిన ఈడీ.. ఇప్పుడు అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని న్యూస్‌క్లిక్ తరఫు న్యాయవాది వాదించారు. తాము దాఖలు చేసిన ఇతర వ్యాజ్యాలతో కలిపి ఈ పిటిషన్‌ను స్వీకరించాలన్న న్యూస్‌క్లిక్ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులతో సంబంధం లేకుం డా ఇది స్వతంత్రంగా ఉందని పేర్కొంది. చైనాకు అనుకూలంగా ప్రచారానికి గాను న్యూస్‌క్లిక్' పోర్టల్‌కు అమెరికా టెక్ దిగ్గజం నెవిల్లే రాయ్ సింఘమ్ నుంచి భారీగా నిధులు అందుతున్నట్టు న్యూయార్క్ టైమ్స్ కథనం ఆరోపించిన కొద్ది రోజులకే ఈడీ ఈ పిటిషన్ దాఖలు చేసింది. కాగా, ఈకేసు విచారణ సందర్భంగా పోర్టల్, వ్యవస్థాపకుడిపైనా ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఈడీని ఆదేశిస్తూ 2021లో ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

### 'న్యూస్‌క్లిక్'పై కఠిన చర్యలకు 250మందికి పైగా ప్రముఖుల లేఖ

అనుకూలంగా ప్రచారానికి గాను అమె న్యూస్‌క్లిక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రముఖులు కోరారు. ఈ మేరకు పలువురు మాజీ న్యాయమూర్తులు, రాయబారులు సహా 250మందికి పైగా ప్రముఖులు రాష్ట్రపతి, భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. చైనాలో తయారైన ఫేక్‌న్యూస్‌తో భారతీయ పన్ను చెల్లింపుదారులను తప్పుదారి పట్టించే కుతంత్రాలు పన్నుతున్నారని ఆ లేఖలో ఆరోపించారు.

# మూక దాడికి మరణమే

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. ఇకపై అది... బీఎన్ఎస్ 99గా మారిపోతుంది. ఇలాంటి అనేక కీలకమైన, సంచలనమైన మార్పులను ఈ బిల్లులలో పొందుపరిచారు. 'అమృతకాలం'లో వలసవాద చట్టాల వాసన లేకుండా సమూల మార్పులను ప్రతిపాదించారు. ప్రధానంగా బ్రిటిష్ కాలంనాటి క్రిమినల్ చట్టాల్లో పూర్తి స్థాయి మార్పులను తీసుకొచ్చారు. ఈ బిల్లుల్లోని ముఖ్యాంశాలివి...

### రాజద్రోహానికి 'కొత్తరూపం'

దేశద్రోహ(రాజద్రోహ) చట్టాన్ని (సెక్షన్ 124ఏ) కేంద్రం పూర్తిగా రద్దుచేసేసింది. అయితే దానిని కొత్త రూపంలో ముందుకు తెచ్చింది. దాని స్థానంలో 150 సెక్షన్‌ను తీసుకొచ్చింది. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వానికి ముప్పు కలుగజేసే చర్యలు, వేర్పాటు వాదం, సాయుధ తిరుగుబాటు, విధ్వంసకర కార్యకలాపాలు ఈ సెక్షన్ పరిధిలోకి వస్తాయి. ఈ నేరాలకు గరిష్ఠంగా జీవిత ఖైదు పడుతుంది. అలాగే మూక హత్యలకు మరణదండనను ప్రతిపాదించింది. మైనర్లపై అత్యాచారాలకు పాల్పడేవారికి ఉరిశిక్ష, గ్యాంప్ రేప్ చేస్తే 20 ఏళ్ల జైలుశిక్ష విధించాలని పేర్కొంది.

తనిఖీలను రికార్డు చేయాల్సిందే...

పోలీసుల తనిఖీ ప్రక్రియలను తప్పనిసరిగా వీడియో తీయడం, దేశంలో ఎక్కడి నుంచైనా ఈ–ఎఫఐఆర్ నమోదు చేయడం.. 90 రోజుల్లో ఎఫ్ఐఆర్‌ను అప్‌డేట్ చేయడం.. జీరో ఎఫ్ఐఆర్ విధివిధానాల ఖరారు, సివిల్ సర్వెంట్ల ప్రాసిక్యూషన్‌కు నిర్దిష్ట గడువులోగా అనుమతి ఇవ్వడం.. ఈ బిల్లుల్లోని కీలకాంశాలు. వీటన్నిటిపై మరింత లోతుగా చర్చించి తుది రూపు ఇవ్వడానికి బిల్లును పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదిస్తున్నట్లు షా వెల్లడించారు. నేర నిర్ధారణలు 90 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సశాస్త్రీయంగా నేర నిరూపణ చేయడానికి.. ఏడేళ్లు, అంతకుమించిన జైలుశిక్ష పడేందుకు వీలున్న కేసుల్లో నేరఘటనా ప్రాంతాలను ఫోరెన్సిక్ బృందాలు తప్పనిసరిగా సందర్శించాలని నిబంధన తెచ్చామన్నారు. సత్వర న్యాయం అందించడానికి ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు అమిత్ షా చెప్పారు. ఈ బిల్లులు చట్టరూపం దాల్చితే.. నేర న్యాయవ్యవస్థ సమూలంగా మారుతుందని.. ప్రతి ఒక్కరికీ గరిష్ఠంగా మూడేళ్లలోపే న్యాయం అందుతుందని స్పష్టం చేశారు. చిన్న చిన్న నేరాలకు పాల్పడేవారికి సామాజిక సేవ శిక్ష విధించాలని తొలిసారి ప్రతిపాదించినట్లు తెలిపారు.

## ముగిసిన పార్లమెంటు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: మొదటినుంచి మణిపూర్ అంశంపై రగిలి.. మోదీ ప్రభుత్వంపై అవిశ్వాసం వరకు వెళ్లి.. పలు కీలక బిల్లుల ఆమోదానికి వేదికై.. ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్లతో హోరెత్తిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు శుక్రవారంతో నిరవధికంగా వాయిదా పడ్డాయి. జూలై 20న ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు మొత్తం 17 రోజులు సాగాయి. లోక్‌సభ 44 గంటలు సాగిందని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. "ఈ సెషన్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 20 బిల్లులు, 22 ముసాయిదా తీర్మానాలు ఆమోదం పొందాయి. సహకార సంఘాల బిల్లు, డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, ఢిల్లీ పాలనాధికారాల బిల్లు తదితరాలు ఇందులో ఉన్నాయి" అని వివరించారు. అయితే, గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ లోక్‌సభా పక్ష నేతను సస్పెండ్ చేయడం సమావేశాల్లో కీలక పరిణామం. దీనిపై మండిపడుతూ ఇండియా కూటమి సభ్యులు శుక్రవారం వాకౌట్ చేశారు.

# ఒకవైపే చూడు!

(మొదటి పేజీ తరువాయి)

దిగినా.. డీజీపీ ఆఫీసు పక్కనే టీడీపీ కార్యాలయంపై అధికార పార్టీ గుండాలు పట్టపగలు దాడి చేసినా చాలా చిన్న ఘటనలు అంటూ మన పోలీసులు తేలిగ్గా తీసి పారేస్తారు. మొన్నటికి మొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాకాలో అడుగు పెట్టిన ప్రతిపక్ష నేతపై మొదట రాళ్లు విసిరింది వైసీపీ అల్లరి మూకలే. ఎన్ఎస్‌జీ రక్షణ వలయంగా నిలిచి చంద్రబాబుకు భద్రత కల్పించారు. ఆ తర్వాత మూకను 'తరమండి' అంటూ తమ పార్టీ శ్రేణులతో చంద్రబాబు అన్నారు. ఆత్మరక్షణ కోసం ఎదురు తిరిగినవారిపై ఏకపక్షంగా కేసులు పెట్టి జైలుకు పంపిన పోలీసులు.. చంద్రబాబుపై రాళ్లు విసిరింది ఎవరో గుర్తించలేకపోయారు. ఇలా చెబుతూపోతే ఎన్నో సంఘటనలు. జిల్లా ఎస్పీ నుంచి మండల స్థాయిలో ఎస్ఐ వరకూ వైసీపీ నేతల కనుసన్నల్లోనే పని చేస్తున్నారు. అలా చేయలేమని ఎవరైనా అన్నా, ముక్కుసూటిగా పని చేసినా బదిలీ వేటు తప్పదు. ఏ మాత్రం ప్రాధాన్యం లేని పోస్టుల్లోకి వెళ్లిపోవాల్సిందే. ఎందుకంటే పోలీసులకు పోస్టింగ్‌లు ఇచ్చేది

హోంశాఖ, డీజీపీ, డీఐజీలు కాదు. తాడేపల్లిలోని సలహాదారు కార్యాలయం. సుద్దులు చెప్పే ఆయన మెప్పు పొందితేనే పోస్టింగ్ లభిస్తుంది. ఇది జరగాలంటే స్థానిక వైసీపీ నేతలు చెప్పినట్లు చేయాల్సిందే. జిల్లాల్లో కొందరు పోలీసులు ఏకంగా వైసీపీ కార్యకర్తల్లా పని చేస్తుండటంతో పోలీసు శాఖ ప్రతిష్ఠ దారుణంగా దిగజారిపోయింది. గతంలోనూ అధికార పార్టీ నేతలు కొంతవరకూ పోలీసులను వాడుకునేవారు. కానీ ఈ నాలుగేళ్లలో దిగజారినంత హీనస్థితి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేదని కొందరు పోలీసులే వ్యాఖ్యానిస్తున్నారు.

# జగన్‌కు ఒక్క ఇల్లు చాలదా?

పర్యటనకు వచ్చానన్నారు. శుక్రవారం సాయంత్రం అనేక ఆంక్షలు, అడ్డంకులను అధిగమించి ఆయన రుషికొండను సందర్శించారు. రుషికొండలో కనుచూపు మేర కనిపిస్తున్నదంతా ఉల్లంఘనేనని అన్నారు. చట్టాలు పరిరక్షించాల్సిన ముఖ్యమంత్రే నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాగని ప్రశ్నించారు. 'అధికార పార్టీ నాయకులైతే ఏమైనా చేయొచ్చా!! నిబంధనలు ఉల్లంఘిస్తారు. ఇంకెవరైనా శాంతియుతంగా పర్యటిస్తామన్నా, నిరసన వ్యక్తం చేస్తామన్నా ఆంక్షలు, కేసులు పెడతారా? ఇదేమి న్యాయం? సముద్ర తీరాన ఉన్న రుషికొండ కొన్ని దశాబ్దాలుగా తుఫాన్లు, సునామీల నుంచి స్థానిక ప్రజలను రక్షిస్తోంది. దానిని ఇప్పుడు బోడిగా మార్చేశారు. ఆ తర్వాత ఇంకా చేస్తారు' అని ధ్వజమెత్తారు. తెలంగాణలో కూడా ఇలాగే దోచేశారని, అక్కడ తన్ని తరిమిస్తే ఉత్తరాంధ్రపై పడ్డారని, ఇక్కడ కూడా ప్రజలు వారి దోపిడీని ప్రశ్నించాలని, తిరగబడాలని పిలుపిచ్చారు. ఏమైనా అంటే మూడు రాజధానులు అంటారని, కర్నూలులో జ్యుడీషియల్ రాజధాని పెడతామని ప్రకటించి కనీసం ఉపలోకాయుక్త కార్యాలయం కూడా పెట్టలేకపోయారని, అటువంటి వారు మూడు రాజధానులు ఎలా నిర్మిస్తారని ఎద్దేవాచేశారు. రుషికొండపై నిర్మాణాల్లో నిబంధనలు ఉల్లంఘించామని ప్రభు త్వం కోర్టులోనే అంగీకరించిందని.. అయితే కొద్దిగా మాత్రమే చేశామని చెప్పిందని.. ఇక్కడ చూస్తే చాంతాడంత ఉందని చెప్పారు. ఇలాంటి నాయకులను ఎన్నుకుంటే ఇలాగే దోచుకుంటారని, ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రైవేటు ఆస్తులకు కూడా రక్షణ ఉండదని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### పవన్ ప్రసంగం అభ్యంతరకరం

### జనసేనకు విశాఖ పోలీసుల నోటీసు

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గురువారమిక్కడి జగదాంబ సెంటర్‌లో చేసిన ప్రసంగంపై పోలీసులు కన్నెర్ర చేశారు. ఆధారాల్లేకుండా సీఎంపైన, వైసీపీపైన విమర్శలు చేశారని.. ఇక నుంచి జాగ్రత్త గా మాట్లాడకపోతే ఆయన సభలకు అనుమతిచ్చేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం జనసేనకు నోటీసులు ఇచ్చారు. వర్గాలను రెచ్చగొట్టేలా, కొందరిపై ద్వేషం కలిగేలా, అవమానకరంగా, ప్రశాంతతకు భంగం కలిగేలా ఆయన ప్రసంగం చేశారని, ఇలాగైతే విశాఖలో జరగబోయే సభలకు, పర్యటనలకు అనుమతి ఇవ్వడంపై పునరాలోచన చేయాల్సి వస్తుందని విశాఖ తూర్పు ఏసీపీ కేఎసఎన్‌వీ మూర్తి పేర్కొన్నారు. 'రాజకీయ నేతలు రెచ్చగొట్టేలా ప్రసంగించకూడదు. అలా చేస్తే ప్రశాంతతకు భంగం కలిగే అవకాశముంది. నాయకులు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయకూడదు. ఒక వ్యక్తిని గానీ, బృందాన్ని గానీ, పార్టీని గానీ విమర్శించకూడదు. అది విద్వేషాలకు, శత్రుత్వానికి దారితీస్తుంది. వర్గ విభేదాలు వస్తాయి. ఇతర పార్టీలను, వ్యక్తులను రెచ్చగొట్టే లా ఉండకూడదు. ఇకపై ఈ నిబంధలన్నీ జనసేన పాటించాలి. పార్టీ కార్యక్రమాలు, పర్యటనల వివరాలు తెలియజేయాలని, ప్రశాంతతకు భంగం కలగకుండా వ్యవహరిస్తామని హామీ ఇవ్వాలి. చట్టబద్ధ సంస్థల నిబంధనలకు కట్టుబడి ఉండాలి. లేదంటే నాయకులు, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరించారు. ఇప్పటికే అనేక ఆంక్షలు..: పవన్ పర్యటనపై పోలీసులు ఇప్పటికే పలు ఆంక్షలు విధించారు. గురువారం విమానాశ్రయం నుంచి అసలు ర్యాలీకే అనుమతి ఇవ్వలేదు. 'వాహనాలు వేగంగా వెళ్లాలి. మధ్యలో ఆగడం, మాట్లాడడం వంటివి చేయకూడదు' అని స్పష్టంచేశారు. ఆయన వాటిని పాటించారు. గురువారం జగదాంబ సెంటర్‌లో బహిరంగ సభకు తొలుత అనుమతిచ్చిన పోలీసులు బుధవారం రాత్రి 9 గంటలకు వెళ్లి వేదిక మార్చుకోవాలని సూచించారు.

# అంతు చూస్తారట!

కాకినాడ/అమలాపురం: 'చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు, సొంత పుత్రుడు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఎక్కడా చెప్పడం లేదు. అలా చెబితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. అందుకే గొడవలు సృష్టించి ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారు. యాత్రులు, సభల పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారు' అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. అమలాపురంలో వైఎస్సార్ సున్నా వడ్డీ నాలుగో విడత నిధుల విడుదల సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఈ రోజు నిజంగా వీళ్లందరి ఆలోచన ఏ స్థాయిలో ఉందో ప్రజలు గమనించాలని కోరారు. 'వారు మంచి చేస్తామంటే ప్రజలు నమ్మరని వాళ్లకు తెలుసు. కాబట్టే ప్రజల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారు. అబుద్ధాలు చెబుతున్నారు. ప్రతి రోజూ మోసాలు చేస్తుురు. మీటింగులు పెట్టి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. చివరకు 47 మంది పోలీసులపై దాడి చేశారు. ఇలాంటి రాక్షసులకు ఎందుకు సెక్యూరిటీ ఇవ్వాలని అనిపించింది. ఎక్కడికక్కడ ప్రజల్ని రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్న వారి పట్ల మనమంతా చాలా జాగ్రత్తగా ఉండాలి' అని సూచించారు. ఈ సభలో సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

### శవ రాజకీయాలు చేస్తున్నారు.

మొన్న అంగళ్లులో చంద్రబాబు తానే స్వయంగా రెచ్చగొట్టి గొడవలు చేయించారు. మళ్లీ పుంగునూరులో ఒక రూటుకు అనుమతి తీసుకొని ఆ రూుట్లో పోకుండా పుంగనూరుకు వచ్చి వేరే రూట్లో పోవాలని ప్రయత్నించారు. అప్పుడే పోలీుసులు మీకు అనుమతి లేదని, అక్కడ అధికార పార్టీవాళ్లు నిరసన కార్యక్రమం చేసుకుంటుున్నారు, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తుందని చెప్పారు. దీంతో చంద్రబాబు వారిని ఇష్టమొచ్చినట్లు తిట్టాడు. వాళ్ల క్యాడర్‌ను రెచ్చగొట్టి 47 మంది పోలీసులను గాయపరిచారు. ఒక పోలీసు సోదురుడికి కన్ను కూడా పోగొట్టాడు. కారణం గొడువలు జరగాలి. శవ రాజకీయాలు చేయాలన్నదే ఆలోచన. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5 వాళ్లదే. వాళ్లు ఏం చెబితే అది రాస్తారు. మైకులు పట్టుకొని దత్తపుత్రుడు రెడీగా ఉన్నాడు కాబట్టి శవ రాజకీయాలు చేస్తున్నారు.

ఈ పెద్దమనిషి చంద్రబాబు మనస్తత్వం చూడండి. దళితులను చీల్చి వారికి నరకం చూపించాడు. ఎస్సీ కులాల్లో పుట్టాలని ఎవరైనా అనుకుంటారా? అని చెప్పి వారిని నానా ఇబ్బందులకు గురిచేశాడు. బీసీల తోకలు కత్తిరిస్తా, తోలు తీస్తా, తాట తీస్తా అని బెదిరించాడు. బీసీలకు 143 వాగ్దానాలిచ్చి వెన్నుపోటు పొడిచి మరీ వాళ్లకు నిలువునా దగా చేశాడు. మైనార్టీలకు, ఎస్టీలకు కనీసం ఒక్కటంటే ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా మైనార్టీ ఓటు బ్యాంకుతో చెలగాటం ఆడటాన్ని అదే పనిగా పెట్టుకొన్న విషయం గుర్తుకు తెస్తున్నా. ఎస్టీలకు ఏనాడూ న్యాయం చేయకుండా కనీసం ఒక్క ఎకరా ఆర్వోఎఫ్ఆర్ పట్టా ఏ రోజు ఇవ్వకుండా తన పెత్తందార్లకు మన్యాన్ని అప్పగించి మోసం చేశాడు. అక్కచెల్లెమ్మలను సైతం మోసం చేశాడు. కోడలు మగ పిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా అని అగౌరవ పరిచాడు. ఇటువంటి పెద్ద మనిషి ఈరోజు మైకు పట్టకుని ఊదరగొడుతున్నాడు. 2014కు ముందు ఈయన మాట్లాడిన మాటలు గుర్తుకు తెచ్చుకోండి. బ్యాంకుల్లో పెట్టిన బంగాురం ఇంటికి రావాలంటే బాబు రావాలి అన్నారు. రైతుల రుణాలు మాఫీ కావాలంటే బాబు రావాులట. అక్కచెల్లెమ్మలకు పొదుపు సంఘాల రుణాులు మాఫీ కావాలంటే బాబు రావాలట. నిరుద్యోుగులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే బాబు రావాలంటూ మోసం చేశాడు. రూ.85,712 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి, చేయకుండా రైతులను నిలువునా మోసం చేశాడు.

# మణిపూర్ మంటలు చల్లారడం మోదీకి ఇష్టం లేదు

న్యూఢిల్లీ, ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి సమాధానమిస్తూ ప్రధాని లోక్‌సభలో మాట్లాడిన తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మణిపూర్ మంటలు చల్లారడం మోదీకి ఇష్టం లేదని, ఆ రాష్ట్రం అలాగే మండిపోవాలని కోరుకుంటున్నారని ఆరోపించారు. ఓవైపు నాలుగు నెలలుగా రాష్ట్ర మండిపోతుంటే.. ప్రధాని మాత్రం లోక్‌సభలో జోకులు వేస్తూ, నినాదాలిస్తున్న ఎన్డీఏ ఎంపీలతో కలిసి నిస్సిగ్గుగా నవ్వుతూ మాట్లాడారని మండిపడ్డారు. ప్రధాని స్థాయికి ఇది తగదని హితవు పలికారు. శుక్రవారం రాహుల్‌గాంధీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవిశ్వాస తీర్మానంపై 2 గంటల 13 నిమిషాలు మాట్లాడిన మోదీ.. అందులో మణిపూర్‌కు కేవలం రెండు నిమిషాలే కేటాయించారని, దీనిని బట్టే ఈ విషయంలో ప్రధానికి ఉన్న శ్రద్ధ ఏపాటిదో స్పష్టమవుతోందని విమర్శించారు. 2024లో మోదీ ప్రధాని అవుతారా? కాదా? అన్నది ప్రధానం కాదని, పిల్లలను కూడా చంపుతున్న మణిపూర్ మన ముందున్న ప్రధానాంశమని పేర్కొన్నారు. అక్కడ హింసాకాండ ఎందుకు ఆగలేదన్నదే ప్రశ్న అని చెప్పారు. మణిపూర్‌లో 'ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా చేతుల్లో భరతమాత హత్యకు గురైంది' అన్న తన వ్యాఖ్య పసలేనిది కాదని, మణిపూర్‌లో హిందూస్థాన్‌ను హత్య చేసిందని అన్నారు. 'భరతమాత' అనే పదాన్ని పార్లమెంటు రికార్డుల నుంచి తొలగించడం ఇదే మొదటిసారి అని, ఈ నిర్ణయం ఆ పదానికే అవమానమని రాహుల్ అన్నారు.

### సంకుచితంగా మాట్లాడవద్దు

తాను 19 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, అన్ని రాష్ట్రాలు తిరిగానని, కానీ.. మణిపూర్‌లో చూసిన దృశ్యాలను మరెక్కడా చూడలేదని రాహుల్‌గాంధీ తెలిపారు. మైతేయిల ప్రాంతాలకు కుకీ సెక్యూరిటీ గార్డులతో వెళ్లవద్దని, కుకీల ప్రాంతాలకు మైతేయిల సెక్యూరిటీ గార్డులతో వెళ్లవద్దని తనతో కేంద్ర బలగాలు చెప్పాయని అన్నారు. ఒకరి ప్రాంతాల్లో మరొకరు కనిపిస్తే చంపేస్తారని చెప్పాయన్నారు. మణిపూర్ రెండుగా విడిపోయిందని, అదొక రాష్ట్రంలా లేదని తెలిపారు. తాను పార్లమెంట్‌లో ఇదే విషయం చెప్పానన్నారు. ఒక వ్యక్తి ప్రధానమంత్రి అయినప్పుడు ఆయన ఒక సంకుచిత రాజకీయ నాయకుడిగా మాట్లాడకూడదని, దేశ ప్రజలందరికీ తాను ప్రతినిధిని అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

### మెంటల్ బ్యాలెన్స్ కోల్పోయిన రాహుల్

రాహుల్‌గాంధీ మానసిక స్థితి బాగాలేదని, ఆయన మెంటల్ బ్యాలెన్స్ కోల్పోయారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. రికార్డుల నుంచి భరతమాత అనే పదాన్ని తొలగించలేదని, అన్‌పార్లమెంటరీ పదాలను మాత్రమే తొలిగించారని ప్రహ్లాద్ జోషి శుక్రవారం స్పష్టతనిచ్చారు. దేనిని తొలగించారో కూడా తెలుసుకోలేకపోవడం రాహుల్ మానసిక స్థితికి అద్దం పడుతోందని ఆయన వ్యాఖ్యానించారు.



# శ్రీవారి హుండీ లెక్కింపు

**నరసింహుల పేట సమ సమాజం:** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆనవాయితీగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉండి లెక్కించడం జరుగుతుంది.అందులో భాగంగా గత మార్చి నెలలో సుమారుగా ఒక లక్ష 17 వేల రూపాయల హుండీ ఆదాయం రాగా. ఈ శుక్రవారం రోజు నా ఆలయ కమిటీ చైర్మన్ మరియు దేవదాయ శాఖ వారు వెంకటేశ్వర స్వామి వారి ఐదు హుండీలు విప్పడం జరగగా నగదు 1,50,475/-రాబడినవి లెక్కించడం జరిగింది. దేవాదాయ చైర్మన్, దేవాదాయ శాఖ మహబూబాబాద్ జిల్లా పరిశీలకురాలు శ్రీమతి నందనం కవిత పర్యవేక్షణలో జరిగింది.దేవాదాయ శాఖ మహబూబాబాద్ జిల్లా పరిశీలకురాలు శ్రీమతి నందనం కవిత పర్యవేక్షణలో ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి కే వేణుగోపాల్ ,చైర్మన్ శ్రీ బొల్లం రమేష్ బాబు,మరియు ధర్మకర్తలు భూక్య వీరు తాడబోయిన వెంకన్న,కే వెంకటేశ్వర్లు,మరియు దేవాలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, అర్చకులు శ్రీనందన కుమారాచార్యులు మరియు మహబూబాబాద్ పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిబి ముక్త భారత్ లో భాగంగా టీబి (TB) పేషంట్స్ కి పౌష్టికాహారంలి పంపిణీ కార్యక్రమం

**పాల్గొన్నా మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి**




**రాజేంద్ర నగర్ సమ సమాజం:** మున్సిపల్ పరిధిలోని ఆర్.బి నగర్ కాలనీ హనుమాన్ టెంపుల్ గ్రౌండ్ లో త్రినేత్ర ఫౌండేషన్ అధ్యక్షులు మడపతి పరమేశ్వరి నరేందర్ ఆధ్వర్యంలో టిబి ముక్త భారత్ లో భాగంగా టీబి (%దీ%) పేషంట్స్ కి పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ , ఎ.ఎం.సి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ , కౌన్సిలర్లు పుష్పలత బుచ్చిరెడ్డి , అమృత సుధాకర్ రెడ్డి , మేకల వెంకటేష్ ముదిరాజ్ , బి.ఆర్.ఎస్ నాయకులు కొనమోళ్ళ శ్రీనివాస్ , దీప మల్లేష్ ,మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు.. రిమాండ్ కు తరలింపు.... ఎస్ఐ సతీష్




**నరసింహుల పేట సమ సమాజం:** నరసింహుల పేట మండలం పడమటి గూడెం గ్రామంలో తేది 09.08.2023 రోజున బొడ్రాయి వద్ద జరిగిన విద్యుత్ విషయ ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా స్థానిక ఎస్సై వారిద్దరిని నిందితులుగా నిర్ధారించి అదే పడమటి గూడెం గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులు కొండ వెంకన్న మరియు కొండ రవి ని ఈరోజు (శుక్రవారం) స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు,ఎస్ఐ తో పాటు సిబ్బంది రవి మరియు రమేష్ లో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు

**మంత్రి సబితాఇంద్రారెడ్డి.**

**మహేశ్వరం,సమ సమాజం:** మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం గ్రామంలో నివాసముండే గొల్ల కురుమ లు మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీమతి. పి. సబిత ఇంద్రారెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసి మంత్రివర్యులు కు పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ గొల్ల కురమ లు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం సత్ఫలితాలు ఇస్తూ లబ్ధిదారుల జీవితాల్లో వెలుగు నింపుతుందని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని గొల్ల కురుమ ల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా గొల్ల కురుమలంతా ముక్తకంఠంతో రాబోయే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గ నుంచి సబితా ఇంద్రారెడ్డి ని భారీ నుంచి అతి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

# తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..... పొంగులేటి

**మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం...**

**మహబూబాబాద్ ,సమ సమాజం:** తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ లో హిట్ పెంచి అధికార పార్టీ బీ ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన చేరిక తో మానుకోట లో క్లారిటీ ఇచ్చాడు. శుక్రవారం మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభం కు ఆయన ముఖ్య అతిధిగా వచ్చిన సందర్భంగా తాను బీఆర్ ఎస్ పార్టీ ని వీడి ఆరు నెలలు ఏ పార్టీ లో చేరాలనేది ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు పార్టీ అయితే మంచి చేస్తుందో ఆ పార్టీలో చేరే ఆలోచన చేశానని ,కేసీఆర్ ను ఇంటికి పంపే సత్తా కాంగ్రెస్ కే ఉందని గ్రహించి కాంగ్రెస్ పార్టీలో చేరారని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ లో ప్రజలు కాంగ్రెస్ కు అధికారం ఇవ్వడం కోసం సిద్ధం గా ఉన్నారని తెలిపారు.రానున్న ఎన్నికలలో మహబూబాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు మాజీ ఎంపీ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన బృందం పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ చస్తుందని తెలిసినప్పటికీ ,తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధాని ని చేసి ,తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ను ఏర్పాటు చేయడమే మనందరి లక్ష్యమని తెలిపారు.గిరిజన ప్రాంతమైన మానుకోట లో నేటికి ఒక్కసారికూడా ఐటిడిఏ సమావేశంనిర్వహించకపోవడంశోషణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ వ్యవహారాల ఇంఛార్జి ఎడవెల్లి కృష్ణ, టిపిసిసి రాష్ట్ర ప్రధాన



కార్యదర్శులు పటేల్ రమేష్ రెడ్డి, వెన్నం శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్, ఆదివాసి చైర్మన్ బెల్లయ్య నాయక్, డోర్నకల్ నియోజకవర్గ నాయకులు రామచంద్రనాయక్, తదితరులు..

# సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం







**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల, ఎమ్మెల్యే దాసరి**

**పెద్దపల్లి సమ సమాజం:** సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ కుల వృత్తులకు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ కార్యక్రమం, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పుట్ట మధుకర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా ప్రతీ రంగంలో అద్భుత ఫలితాలను సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాధించామని, వ్యవసాయ, సాగునీటి, విద్యుత్ రంగంలో, పారిశ్రామిక అభివృద్ధి రంగంలో మనం సాధించిన ప్రగతి దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి తెలిపారు. 65 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించే తెలంగాణ రాష్ట్రం నేడు సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యల ఫలితంగా 3 కోట్ల మెట్రిక్ టన్నులకు పైగా వరి పండిస్తుందని, గతంలో ఉన్న కరెంట్ కష్టాలకు ముగింపు పలికి అన్ని వర్గాల వారికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరాచేస్తున్నామని, విద్యాశాఖలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు, మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలను బాగు చేస్తున్నామని, గతంలో 30 శాతం మాత్రమే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య నేడు 72 శాతానికి చేరిందని, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనేదే సీఎం కేసీఆర్ లక్ష్యమని, ఇందులో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించేందుకు వివిధ పథకాలను సీఎం కేసీఆర్ రూపొందించారని మంత్రి పేర్కొన్నారు. బీసీ కుల వృత్తుల వారికి, మైనారిటీ వర్గానికి చెందిన వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం మొదటి విడతలో భాగంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి 300 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 900 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున 9 కోట్ల నిధులను బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం పథకం కింద అందిస్తున్నామని, జిల్లా స్థాయిలో 47 మంది లబ్ధిదారులకు లాంచనంగా చెక్కులు అందిస్తున్నట్లు, మిగిలిన వారికి నియోజక వర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు పంపిణీ చేస్తారని మంత్రి తెలిపారు. బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పథకం నిరంతర ప్రక్రియని, ప్రతినెల లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి సహాయం అందించడం జరుగుతుందని, చివరి లబ్ధిదారుడి వరకు సహాయం అందే దిశగా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. గతంలో వెట్టి చాకిరి చేయించుకున్న చిరు ఉద్యోగులను ఆదరించే అంశంలో సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచిస్తారని, వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయడం జరిగిందని, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులేషన్ ప్రక్రియ సాగుతుందని, 29 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు వారికి అందించడం జరిగిందని, మిగిలిన పంచాయతీ కార్యదర్శులకు పది రోజుల వ్యవధిలో రెగ్యులేషన్ పత్రాలు అందిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం మూడువేల గృహలక్ష్మి ఇండ్లను కేటాయించిందని, జిల్లాకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేసి త్వరలో గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో ఇంటి స్థలం లేని వారికి అర్హులను ఎంపిక చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి ప్లాట్లుగా విభజించి పంపిణీ చేస్తామని మంత్రి అన్నారు. బీసీ కుల వృత్తులకు పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం తొమ్మిది కోట్లు నిధులు విడుదల చేసిందని, ఎమ్మెల్యేల సమక్షంలో లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాల పనితీరుకు ప్రస్తుత ప్రభుత్వ పనితీరుకు బేరీజు వేసుకోవాలని, అప్పుడు ఉన్న పరిస్థితుల నుంచి నేడు అన్ని రంగాలలో అభివృద్ధి ఎలా సాధిస్తున్నామో గమనించాలని ఎమ్మెల్యే అన్నారు. బీసీలకు అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రతినెల నిరంతరాయంగా కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి తప్పనిసరిగా అందుతుందని ఎమ్మెల్యే అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో త్వరలో గృహలక్ష్మి పథకం దళిత బంధు పథకాలను సైతం ప్రారంభించుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల చెక్కులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు పత్రాలను మంత్రి అందజేశారు. అంతకుముందు సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. భూ సమస్యలు ఉన్నవారు ధరణి ద్వారా సమస్యల పరిష్కారం కోసం అనుసరించాల్సిన విధానం పై ధరణి సహాయక కేంద్రం సంపూర్ణ సహాయం అందిస్తుందని, సందేహాలు ఉన్నవారు నేరుగా ధరణి సహాయ కేంద్రంలో సంప్రదించవచ్చని, అలాగే ఫోన్ నెంబర్ 7995070677 నెంబర్ నందు సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలని మంత్రి తెలిపారు. కలెక్టరేట్ లో ఈవీఎం యంత్రం, వివి ప్యాట్ల పనితీరుపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఓటర్ అవగాహన కేంద్రాన్ని మంత్రి పరిశీలించి ఈవీఎం పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ మండిగ రేణుక-రాజనర్సు, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, ఎంపీపీ లు బండారి స్రవంతి-శ్రీనివాస్, పొన్నమనేని బాలాజీ రావు,నూనెటి సంపత్, కునారపు రేణుకాదేవి, జడ్పీటీసీ లు బండారి రామ్మూర్తి, వంగళ తిరుపతి రెడ్డి, లక్ష్మణ్, మార్కెట్ ఛైర్మెన్ జడల సురేందర్, పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ లు,సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వివిధ ప్రజా ప్రతినిధులు, బి.సి. అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






Edited, Printed, Published & owned by GOSUKONDA PRUDHVIRAJU, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at Panidhar PUBLICATIONS, H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: GOSUKONDA PRUDHVIRAJU,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in